## గృహజ్యోతి దరఖాస్తుల స్వీకరణ

ముకరంపుర, ఆగస్టు 31 : గృహ జ్యోతికి అర్హులై ఉండి లబ్ధిపొందని వినియోగదారులు ఈ నెల 17 నుంచి ప్రభుత్వం నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ వడ్ల కొండ గంగాధర్ అధికారులకు సూచించారు. శనివారం కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలను నియంత్రించేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ లోపాలను సరిచేయాలన్నారు. కేబుల్, బ్రాడ్ బ్యాండ్ ఆపరేటర్లు కేబుళ్లను విద్యుత్ స్తంభాలపై క్రమ పద్ధతిలో వేసి, విద్యుత్ బ్రేక్ డౌన్ల పునరుద్ధరణకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంట కోతల తర్వాత, యాసంగి సీజన్‌లో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ కనెక్షన్లను మంజూరు చేయాలని ఆదేశించారు. బిల్లింగ్‌ను ఐఆర్డీఏ ఓసీఆర్ పద్ధతిలో చేసి, మాన్యువల్ బిల్లింగ్‌ను తగ్గించాలన్నారు.

# పెళ్లింట్లో విషాదం

- ఆటోను ఢీకొన్న గుర్తు తెలియని వాహనం
- వరుడి పెద్దనాన్న మృత్యువాత
- ఐదుగురికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం
- సింగాపూర్ వద్ద ఘటన



రాజమౌళి(ఫైల్)

హుజూరాబాద్ రూరల్, ఆగస్టు 31 : మరి కాసేపట్లో వివాహం జరుగుతుందన్న సంతోషంతో కుటుంబ సభ్యులు ఆటోలో మండపానికి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వరుడి పెద్దనాన్న మృత్యువాత పడ్డాడు. ఐదుగురికి గాయాలు కాగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది. పెళ్లింట్లో విషాదం నింపిన ఈ ఘటన శనివారం తెల్లవారుజామున మండలంలోని సింగాపూర్ వద్ద జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన తాడూరి రవీందర్ వివాహం శనివారం తెల్లవారుజామున శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్యగిరీంద్ర స్వామి ఆలయంలో ఉండగా, వరుడి తండ్రి హన్మయ్యతోపాటు అతని పెద్దనాన్న రాజమౌళి(70), కుటుంబ సభ్యులు తిరుపతి, ధర్మయ్య, హర్షవర్ధన్, ఆటో డ్రైవర్ గంగాధర్ ఆటోలో బయలుదేరారు. వరంగల్-కరీనంనగర్ ప్రధాన రహదారిపై సింగాపూర్ వద్ద వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీకొట్టింది. దీంతో రాజమౌళి అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ఐదుగురికి గాయాలు కాగా వారిని హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, హన్మయ్య, ధర్మయ్యకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉంది. మృతుడి భార్య తాడూరి లక్ష్మి ఫిర్యాదు మేరకు టౌన్ సీఐ తిరుమల్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, రోడ్డు ప్రమాదంతో వరుడి గ్రామమైన కాట్రపల్లితో పాటు వధువు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.


BLOCKBUSTER నేడే చూడండి




సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రాజధాని 70 -దిల్‌సుఖ్‌నగర్ అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
లక్ష్మీకళ - మూసాపేట్, తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్, లక్ష్మీకళామందిర్ - అల్వాల్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP




సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి, లక్ష్మీకళామందిర్ ఎ/సి - అల్వాల్, భుజంగ ఎ/సి - జీడిమెట్ల, లక్ష్మీకళ - మూసాపేట్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ, మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్, ఆరాధన ఎ/సి - తార్నాక, శ్రీలక్ష్మీ - శంషాబాద్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ - కూకట్‌పల్లి, మెగా - దిల్‌సుఖ్‌నగర్, SVC శ్రీలక్ష్మీ - కర్మన్‌ఘాట్, భుజంగ - జీడిమెట్ల, శ్రీలక్ష్మీకళ - మూసాపేట్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

వినాయక చవితి శుభాకాంక్షలతో...
సెప్టెంబర్ 7న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

రేపే బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.45,11.15,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,11.15,2.30,6.00,9.30
సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30,11.15,2.30,6.00,9.30

BOX OFFICE SHIVATHANDAVAME నేడే చూడండి




సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 10.50,2.30,5.50,9.45PM
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,10.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15